సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
10 శుక్రవారం, మే 2024 పేజీలు: 08

# మే 13న జరిగే పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లాలో 85శాతం పోలింగ్ సాధించడమే లక్ష్యం**
**అన్ని పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి**
**జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**



రాయచోటి, మేజర్‌న్యూస్: మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పోలింగ్ నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే 13వ తేదీ జరిగే పోలింగ్ నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని 85శాతం పైగా పోలింగ్ నిర్వహించేందుకు ఓటర్లు ముందుకు రావాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ హెూమ్ ఓటింగ్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం సీసీటీవీ పర్యవేక్షణ విద్యుత్ సరఫరా ఉండేటట్లు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 72 హవర్స్ ప్రోటోకాల్ మొదలవుతుందని 7లో



## చంద్రబాబుది
# పెత్తందారుల కూటమి

**14 ఏళ్లు ముఖ్యమంత్రిగా బాబు చేసింది శూన్యం**
**ఆయనో పెద్ద మాయగాడు**
**వైసీపీ 59 నెలల పాలనలో ఇంటింటికీ సంక్షేమం**
**సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ కు రెండు బటన్లు నొక్కాలి**
**అధికారంలోకి వస్తే రాజంపేటలో వైద్య కళాశాల**
**-సిద్ధం సభలో వైయస్ జగన్మోహన్ రెడ్డి**

రాజంపేట మేజర్‌న్యూస్ : టిడిపి, జనసేన, బిజెపిలవి పెత్తందారుల కూటమి అని, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన 14 ఏళ్ళ ముఖ్యమంత్రి పదవీ కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని, అధికారం లోకి రావడానికి బాబు ఎన్ని అబద్ధాలైనా చెబుతాడని, ఆయనో మాయగాడని, 2014 లో ముఖ్యమైన హామీలతో కూడిన కరపత్రాలుపై బాబు సంతకం చేసి ప్రజలను నమ్మించి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని గురువారం రాజంపేటలో జరిగిన సిద్ధం బహిరంగ సభలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై విరుచుకుపడ్డారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంచుతూనే మదనపల్లి, రాజంపేట లను జిల్లా కేంద్రాలు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు బూటకపు మాటలు ప్రజలు విశ్వసించరని అన్నారు. తన 59 నెలల పారిపాలనలో వివక్షకు తావు లేకుండా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా సుపరిపాలన అందించామని, ఈ సంక్షేమం ఇలానే కొనసాగాలంటే తమకు మళ్లీ అధికారం ఇచ్చి ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరారు. పేదల ఇంగ్లీష్ మీడియం చదువులను చంద్రబాబు ఓర్చుకోలేకపోయారని ఆరోపించారు. ఇంగ్లీషు మీడియం చదువులను వ్యతిరేకించినవారు తమ పిల్లలను ఏ పాఠశాలలో చదివిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. వైసిపి 59 నెలల పదవీకాలంలో వివిధ పథకాలకు గాను రెండు లక్షల 70 వేల కోట్లు పేదలకు అందించామని వివరించారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలిగించామని, ఆరవ తరగతిలో డిజిటల్ బోధన, ఎనిమిదవ తరగతిలో ట్యాబులు, మూడవ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, విద్యా కానుక, గోరుముద్ద, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలతో పేదల పెద్ద చదువుల కోసం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. మహిళా సాధికారత కోసం ఆసరా, సున్నా వడ్డీ పథకం వైయస్సార్ చేయూత, కాపు, ఈబిసి నేస్తాలు వంటి పథకాలు ఇవ్వడంతో పాటు మహిళల రక్షణ కోసం మహిళా పోలీసు, దిశా యాప్ ఏర్పాటు చేసి అక్క చెల్లెమ్మల అభ్యున్నతి కోసం వైసిపి పాటుపడిందని తెలిపారు. రాష్ట్రంలో గూడు లేని పేదలే ఉండకూడదన్న సత్సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి అందించామని అన్నారు. కేవలం రాజంపేట మండలంలోని 4 ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చామని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూట 9 గంటలు ఉచిత విద్యుత్తు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. స్వయం ఉపాధికి వైయస్సార్ వాహన మిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, లా నేస్తం ఇచ్చామని, పేద వారి వైద్యం కోసం ఆరోగ్యశ్రీ రూ 25 లక్షలకు పెంచామని, శాస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత కూడా ఆరోగ్య ఆసరా ఇస్తున్నామని, విలేజ్ క్లినిక్ లు, ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ ద్వారా గ్రామస్థాయిలోనే 6లో



# వత్తలూరులో కూటమి జోరు

**కూటమి ప్రచారానికి భారీ స్పందన**
**రెట్టించిన ఉత్సాహంతో శ్రేణులు**
**కూటమి వైపే అందరి చూపు**



పుల్లంపేట,మేజర్‌న్యూస్: పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీలో కూటమి తన జోరును చూపిస్తూ భారీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య యాదవ్ ఆధ్వర్యంలో వత్తలూరు టిడిపి శ్రేణులు, జనసేన శ్రేణులు, బిజెపి శ్రేణులు భారీ ఎత్తున హాజరై ఇంటింటికి తిరుగుతూ కూటమి అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి ముక్కా శిరీష హాజరై పుల్లంపేట మండలం వత్తులూరు గ్రామ పంచాయతీలోని తిరుమలయ్య గారి పల్లి నుండి ప్రచారాన్ని ప్రారంభించి పంచాయతీలోని వత్తలూరు, మల్లెం వారి పల్లి, ఈడిగపల్లి, దేవసముద్రం ఇతర గ్రామాల్లో తిరుగుతూ గ్లాసు గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ఉమ్మడి జనసేన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి జోరు, రైల్వే కోడూరులో జనసేన జోరు ఎవరు ఆపలేరని, జూన్ 4న జరిగే లెక్కింపుల్లో వైకాపా అడ్రస్ 4లో

# బత్యాల సుడిగాలి పర్యటన



వార్త 8 లో

## జగన్మోహన్ రెడ్డి రోడ్ షోకి తరలి వెళ్లిన వైసిపి శ్రేణులు



సుండుపల్లి మేజర్ న్యూస్ రాజంపేట లో జరిగిన వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి విచ్చేసిన రోడ్ షో కార్యక్రమానికి సుండుపల్లి మండలం వ్యాప్తంగా ఉన్న వైసీపీ శ్రేణులు కాన్వాయ్ తో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు యర్రపురెడ్డి అజంతా రాణి, నియోజవర్గ నాయకులు యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి మద్దతుగా బయలుదేరి వెళ్లారు. అనంతరం యర్రపు రెడ్డి అజంతా రాణి , యర్రపు రెడ్డి అజయ్ రెడ్డిలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్న, సంక్షేమ పథకాలు పేదలకు అందాలన్నా,రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న , విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలని తెలిపారు.

### తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం

ఒంటిమిట్ట మేజర్ న్యూస్.09 ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారంలో ఒంటిమిట్ట మండల టిడిపి ఇన్చార్జ్ సుగవాసి. శ్రీనివాసులు కార్యకర్తలతో పాల్గొన్నారు. ముందుగా ఆ గ్రామస్తులు పూలమాలలతో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నాడు. ప్రచారంలో కార్యకర్తలు గ్రామస్తులతో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నారా .చంద్రబాబు నాయుడును గెలిపించాలని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టాలని రాజంపేట నియోజకవర్గం సంక్షేమ పథకాలతో కళకళలాడాలంటే సుగవాసి బాలసుబ్రమణ్యానికి ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచార కార్యక్రమంలో మండల స్థాయి సీనియర్ టిడిపి నాయకుడు కొమర వెంకట నరసయ్య, కార్యకర్తలు హరినాథ్ రెడ్డి, దిలీప్, భాష, శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వంద కుటుంబాలు టిడిపిలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక కొత్తపల్లి పంచాయతీ పరిధిలో నంద్యాల రాఘవరెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డిల సమక్షంలో గాలిపోతుల సుదర్శన్ షేక్ బాబావల్లిల ఆధ్వర్యంలో అమృత నగర్ 100 కుటుంబాలు వైస్సార్సీపీ నుండి టీడీపీలోకి చేరిక పెద్దముడి యం మహ బూబ్ బాషా,, గౌబు, షరీఫ్, బుజ్జి, ఇంద్ర, బాషా, అక్బర్, రసూల్, శివ, సుదర్శన్, అశోక్, ఇర్ఫాన్, గౌసముద్దీన్, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, వెల్లాల మాజీ జెడ్పి టి సి భాస్కర్, ఎంపీటీసీ సౌబగ్యమ్మ,, తదితరులు పాలొగొన్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

పెండ్లిమర్రి మేజర్ న్యూస్: ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ ( అడ్మిన్) లోహరి. సుధాకర్ కోరారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాలను అనుసరించి గురు



వారం పెండ్లిమర్రి మండల పరిధి లోని సమస్యాత్మక గ్రామాలైన మాచునూరు, చౌటపల్లి, కొండూరు, తుమ్మలూరు, ఉలవలపల్లె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఏఎస్పి సుధాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించు కునేందుకు ప్రశాంత వాతావరణం కల్పిస్తున్నామని, తాము ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ పుల్లారెడ్డి, శ్రీహరి, సుభా న్ భాష పాల్గొన్నారు.

## ఉర్లగడ్డ పోడుల్లో పంజం విస్తృత ప్రచారం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు పరిసర ప్రాంతాలలో గురువారం వైసీపీ నేత పంజం సుకుమార్ రెడ్డి నేతృత్వంలో సార్వత్రిక ఎన్నికలపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మరోసారి ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపిం చుకోవాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఎర్రటి ఎండను కూడా లెక్కచేయకుండా విత్రృతంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఓబుల్ రెడ్డి, రఘు, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీకి ఓటు వేండి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేసి... అభివృద్ధికి బాటలు వేయాలని యువనాయకులు పునీత్ పిలుపు నిచ్చారు. గురువారం కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో వైసిపి నాయకుల ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పునీత్ మాట్లా డుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకొని, సంక్షేమ పథకాల ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఏపీ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సకాలంలో అందించిన గొప్ప మనసున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాలు సకాలంలో అందాలంటే మరోసారి వైసీపీని ఆదరించాలన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మే 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థు లను చిత్తుగా ఓడించి, వైసీపీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 200 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు వైఎస్ఆర్సీపీ కార్యా లయం నందు చిట్వేల్ మండలం తిమ్మయగారిపల్లి, గుడ్లవారిపల్లి, వెంకటరాచపల్లి పెనగలూరు మండల ముద్రపల్లి, కట్టవారి పల్లి గ్రామాల నుండి సుమారు 200 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.వీరికి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు కండువాలు వేసి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వా నించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆహ్వాదిస్తూ అందరు వైసీపీలోకి చేరుతున్నారని వారు అన్నారు ఎన్నికలలో విజయబాహుట ఎగరవేస్తారని ఆయన అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో రోజురోజుకు వైసిపి పార్టీకి జన ఆదరణ పెరుగుతున్నదని అన్నారు. ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్న ఇచ్చిన మాట కోసం పట్టుబడి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ఆపలే దని అన్నారు కరోనా సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు సమస్యలు ఉన్న ఇచ్చిన హామీలను విజయవంతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేశారని అన్నారు. కార్య క్రమంలో వైస్ ఎంపిపి ధ్వజ రెడ్డి, డిసిఎమ్ స్ చైర్మన్ సహాదేవ రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రాజు, కనుపర్తి ఈశ్వరయ్య, సుబ్బారావు, రెడ్డయ్య, హరి, సంటి నాగ రాజు, శ్రీనివాసులు, నవీన్, శివ, వెంకటయ్య, నారా యణ, చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## పుల్లారెడ్డిపల్లి హరిజనవాడలో వైసీపీ నుంచి 20 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



కలసపాడు.మేజర్ న్యూస్. కలసపాడు మండలం లోని పుల్లారెడ్డి పల్లె హరిజనవాడకు చెందిన 20 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గురువారం బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధన కారి రంతు మాజీ జెడ్పిటిసి దాదాన భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి సహకారంతో తెదేపా పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా దాదాన భూపాల్ రెడ్డి మాట్లా డుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలను చూడలేక తెదేపా పార్టీలోకి వలసలు మొదలయ్యే అన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని చంద్రబాబు నాయుడు తొందర్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు మా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బొజ్జ రోషన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. పార్టీలో చేరిన వారిలో వినోదు. లుకయ్య దానము. సింగరయ్య. పుల్లయ్య కుటుంబాలను తెదేపా కండువాలతో పార్టీ లేక ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి. వెంకట్రామిరెడ్డి. సిద్ది మూర్తి పల్లె వాటర్ ప్లాంట్ వెంకటేశ్వర్లు. మండల టిడిపి నాయకులు నాగేశ్వర రావు నాగేంద్ర పండు యువకులు తదితరులు పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate BATHALA RAMANAIAH **son of VENKATESH Aged 49 years, resident of 8/1/239-1, Sri Ramanjaneya Nagar, TGP Colony Road, Badvel Town & Mandal, YSR District, ANDHRA PRADESH.
Name of political party : **JAI BHARATH NATIONAL PARTY**
Name of Election : A.P. PARLIAMENTARY CONSTITUENCY
*Name of Constituency: **24 – RAJAMPET PARLIAMENTARY CONSTITUENCY**
1. BATHALA RAMANAIAH (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:
(A) Pending Criminal Cases:

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | Cr.No.445/ 2023 | The case was charged but not taken on file so for in P.S. | U/s.147,447,427,120(B) 506, r/w. 34 IPC and Sec.3(1)(g)(D)(r)(s) and Sec.3(2)(Va) of SC(POA) Amendment Act and the case was charged but not taken on file so for in P.S. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

| Name of the Constituency | Name of the Candidate | Pending Criminal cases | | Details about cases of Conviction for criminal offence | | |
|---|---|---|---|---|---|---|
| | | Name of court case No. & Status of the case(s) | Section of the Acyconcerned & Brief description of offence(s) | Name of the court and Date of order | Description offence(s) & Punishment imposed | Maximum punishment imposed |
| 24-RAJAMPET PARLIAMENT | BATHALA RAMANAIAH | Charge sheet not filed Investigation pending in P.S. | U/s.147,447,427, 120(B) 506, r/w. 34 IPC and Sec.3(1)(g)(D)(r)(s) and Sec.3(2)(Va) of SC(POA) Amendment Act and the case was charged but not taken on file so for in P.S. | Not Applicable | Not Applicable | Not Applicable |

**Sd/- BATHALA RAMANAIAH**
**MP CONTESTING CANDIDATE, 24-RAJAMPET MPC (AP)**

## వైసీపీకి షాక్ ...
## టిడిపిలోకి వలసలు వెలువ



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీ నందు వైసిపి కార్యకర్తలు, వైసీపీ నాయకులు పించా బడ్జెట్ నీటి సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వడ్డేపల్లి చెందిన గ్రామస్తులు, జి రెడ్డివారి పల్లి హరి జన వాడ చెందిన గ్రామస్తులు టిడిపి అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం సోదరుడు సుగవాసి ప్రసాద్ బాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ పార్టీలో ఉండలేకనే టిడిపి పార్టీలో వారు చేరినట్లు తెలిపారు. అలాగే టిడిపి గెలుపు కోసం తల వంచన లేకుండా కృషి చేస్తామని రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారం చేపడుతుందని, అభివృద్ధి జరగాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని టిడిపి పార్టీలో చేరిన నాయకులు అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కళ్లెం రెడ్డప్ప,మాజీ అధ్యక్షులు శివకుమార్ నాయుడు, చప్పిడి రమేష్ నాయుడు,మంత్రి శివారెడ్డి, అమృతయ నాయుడు, టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జగనన్నను మరో మారు ముఖ్యమంత్రి చేద్దాం

**జిల్లా వైసీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్**



రాయచోటి, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారం తో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి రాయ చోటి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిషలు కృషి చేశా రని అన్నమయ్య జిల్లా వైసీపీ విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి ,రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు మీ అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించు కొని రాయచోటిని మరింత అభివృద్ధి చేసు కునేందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు చెప్పిన హామీ ఇచ్చిన మాట నెరవేర్చి ప్రజల గుండెల్లో నిలిచా రన్నారు. రాయచోటిని గడికోట శ్రీకాంత్ రెడ్డి జిల్లా కేంద్రం తీసుకురావడమే కాకుండా అందుకు కావలసిన భవనాలను సమకూర్చడతో పాటు తదితర మౌలిక వసతి సదుపాయాలను కల్పించడంలో విజయవంతం సాధించి ప్రజల హృదయాల్లో నిలిచారని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో చిన్న పార్టీ సమస్యలు ఉన్నప్పటికీ రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి విజయ దంక మోగిచ్చి ఎమ్మెల్యేగా శ్రీకాంత్ రెడ్డి మెజార్టీలకు గెలిచి మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా పూర్తి చేస్తారని ఆయన భరోసా ఇచ్చారని చెప్పారు. ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యే ,ఎంపీలను ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు.

## కిరణ్ కుమార్ కిషోర్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం : షేక్ అతికా షఫీ

పీలేరు మేజర్ న్యూస్ రాజంపేట ఎంపీ పీలేరు శాసనసభ ఎన్నికల వేడి పుంజుకుంది కిరణ్ కుమార్ రెడ్డి అందరికీ తెలిసిన వారే ఒకరు మాజీ ముఖ్యమంత్రి అయితే మరొకరు జాతీయ ప్రధాన కార్యదర్శి వీరిద్దరి గెలుపు నూరుపాళ్ళు ఖాయమని పీలేరు టిడిపి సీనియర్ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి పారిశ్రామికవేత షేక్ అతికషఫీ గురువారం తెలిపారు. వీరి కుటుంబానికి సుమారు వందల సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉందని కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పీలేరు నియోజకవర్గం రూపురేఖలు మారాయి ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు మరియు మురికిరెడ్డి కాలువలు విద్యుత్ దీపాలు వేయించారు కలికిరిలో సైనిక్ స్కూల్ కేంద్ర ప్రభుత్వం ద్వారా పట్టుబట్టి మంజూరు చేయించారు కిషోర్ కుమార్ రెడ్డి రెండుసార్లు ఓటమి పొందారు ఓటర్లలో సానుభూతి పెరిగింది పీలేరు మండలంలో వైసీపీ నాయకులు బరితెగించి ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని రియల్టే ఎట్ వ్యాపారాలు సాగించారు. ఆయన ధైర్యంగా ఎదుర్కొని సుమారు 1000 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను వైసీపీ నాయకులు పెట్టిన తప్పుడు కేసులను ధైర్యంగా ఎదుర్కున్నారు బుధవారం కలికిరి లో జరిగిన బిజెపి సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు సుమారు నాలుగు లక్షల మంది సభకు హాజరయ్యారు కిరణ్ కుమార్ రెడ్డి భుజంతట్టి ఆశీర్వదించారు ఉద్యోగులు 80 శాతం ఇటీవల ఓట్లు వేశారు ఈనెల 13న జరిగే ఎన్నికలలో కిరణ్ కిషోర్ కుమార్ రెడ్డిలు అఖండ మెజారిటీతో గెలుస్తారని తెలిపారు.

## పెద్దకొత్తపల్లి గ్రామంలో టిడిపి ప్రచారం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్. 09 ఒంటిమిట్ట మండలం పెద్ద కొత్త పల్లి గ్రామంలో గురు వారం సాయంత్రం ఇంటింటి ప్రచారం కార్యకర్తలు నిర్వహిం చారు. ఈ ప్రచారానికి ఒంటి మిట్ట మండల టిడిపి ఇన్చార్జ్ సుగవాసి. శ్రీనివాసులు ఆ గ్రామానికి రావడం జరిగింది. ముందుగా ఆయ నకు ఆ గ్రామస్తులు పూలమాలలతో డప్పులతో, బాణాసంచాలతో ఆహ్వానించారు. అనంతరం ఆయన కార్యకర్తలతో కలిసి గ్రామములో పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజక వర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుగవాసి. బాలసుబ్రమణ్యాన్ని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగుర వేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ పరిపాలనలో న్యాయం ధర్మనిబద్ధత కలిగి ఉంటుందని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేటప్పుడు రాష్ట్రానికి మంచి పరిపాలనదక్షుడు ఎవరైతే అవసరమో వారికే ఓటు వేయాలన్నాడు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ వెంకట రమణ, శివ, గంగయ్య, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు చేర్చాలి

రామాపురం మేజర్ న్యూస్:ఎన్నికల అధికారులు జారీ చేసిన ఓటర్ స్లిప్పులను సంబంధించిన ఓటర్లకు వెంటనే చేర్చాలని రామాపురం ఎన్నికల అధికారి రాజశేఖర్ చెప్పారు. గురువారం మండల కేంద్రమైన రామాపురంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఎల్‌వోల పరిధిలో ఉన్న ఓటర్లకు ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల స్లిప్పులు ఇదివరకే చేరాయని వాటిని సంబంధిత ఓటర్లకు అందజేసి వారి దగ్గర సంతకాలు చేయించుకోవాలని సూచించారు కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు అర్ ఐ రవికుమార్ పాల్గొన్నారు.

## 20 మాజీ ఆర్మీ కుటుంబాలు ఎన్డీఏ కూటమిలో చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన ఆదినారాయణ రెడ్డి**



జమ్మలమడుగు మేజర్ న్యూస్ మాజీ ఆర్మీ 20 కుటుంబాలు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి సమక్షంలో కూటమి పార్టీలో కండువా వేసుకొని చేరారు గురువారం జమ్మలమడుగు నియోజవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సి. ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంట్ కూటమి ఎంపి అభ్యర్థి సి. భూపేష్ సుబ్బరామిరెడ్డి నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి నేడు జమ్మలమడుగు మున్సిపాలిటి పరిధిలోని టీచర్స్ కాలనీలోని పి.గంగన్న ఆర్మీ, పెరుగు క్రిష్ణయాదవ్ ఆధ్వర్యంలో నక్కా పార్థసారధి యాదవ్, పోత బోయిన్ మహేష్ యాదవ్, కె.వెంకటేష్,గంజికుంట తిరుమల దాస్ అనుచర 20 కుటుంబాలు కూటమిలో చేరి పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానిగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలిచినప్పుడే రాష్ట్ర చరిత్ర మెరుగుపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సభ్యులు ప్రజలు నాయకులు కార్యకర్తలు దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

### Format C-1

*(For Candidate to publish in news Papers, TV)*

**Declaration about criminal cases**

**(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate : **Nallari Kiran Kumar Reddy,** S/o.Late Amaranadha Reddy,H.NO.3-4,Nagiripalle, H/o.Pathegada, Kalikiri Mandal, Annamayya District.

Name of political party : **BHARATIYA JANATA PARTY**

*(Independent candidates should write "Independent" here)*

Name of Election : **Loksabha General Election 2024**

Name of Constituency : **24, RAJAMPETA PARLIAMENTARY CONSTITUENCY**

I, **Nallari Kiran Kumar Reddy,** S/o.Late Amaranadha Reddy (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| S.NO. | Name of court | Case No. and dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | Not applicable since Charge sheet not filed | Crime NO.34/2024 of Rompicherla P.S. Chittoor Dist. Dated: 07-04-2024 | Under Investigation and Charge Sheet not yet filed(Stayed by High Cour as per orders in I.A.Number 2/2024 in criminal petition on : 2955/2024) | Under section 188, 171-F of IPC. Held public meeting without permission on 07-04-2024 at Rompicherla Bus stand. |

**(B) Details about the cases of conviction for criminal offences**

| S.NO. | Name of court & punishment imposed | Description of Offence (s) & date (s) of order (s) | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not applicable since there was no conviction or pendency of any cases in any court taking cognizance of crimes | Not Applicable | Not Applicable |

*In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- NALLARI KIRAN KUMAR REDDY**
**24, RAJAMPETA PARLIAMENTARY CONSTITUENCY.**

## వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు



కడప అర్బన్, మేజర్‌న్యూస్: నగరంలోని 32వ డివిజన్‌లో కొంత మంది యువకులు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరారు ఈ సందర్భంగా కూటమి టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి  వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసం టిడిపి కృషి చేస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఎస్. అమీర్ బాబు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ మానిఫెస్టో అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెన్నంశెట్టి మురళి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పొరుమామిల్ల పట్టణంలోని భూత్ నెంబర్ 50, 51, 52,63, 64, లలో ఉమ్మడి అభ్యర్థులు అయిన తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సైకిల్ గుర్తు , మరియు బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్నల కమలం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బ్యాలెట్ నమూనా తీసుకుని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ సీతా వెంకటసుబ్బయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ మొగల్ రహంతుల్లా, పట్టణ అధ్యక్షుడు మస్తాన్, లేత్ మిషన్ షరీఫ్, ఓరుగంటి నాగరాజు, దుద్యాల మౌలాలి, మొగల్ జిలాని, హొండా షోరూం రవీంద్రా రెడ్డి, బీజేపీ నాయకురాలు షకీలా, పఠాన్, భూత్ ఇంచార్జ్ లు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసిపిలోకి 40 కుటుంబాలు చేరిక



వీరవల్లి మేజర్‌న్యూస్ : వీరబల్లి : మండలంలోని మట్లి గ్రామంలో 40 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలోకి చేరాయి. బుధవారం ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, రాజంపేట వైసిపి నాయకులు గాలివీటివిజయసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ ముఖ్య నాయకులువైసిపిలో చేరారు. మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు చదివేకాంతమ్మ, రాజంపేట బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఎం.టి నాగార్జున, చదివే చలమయ్య, ఏంటి వెంకటరమణ, చౌడమ్మ, రాజేంద్రప్రసాద్, తులసమ్మ, ఎన్టి. రామకృష్ణ, గుండ్లపల్లి శ్రీనివాసులు, దేరింగుల జయచంద్ర, కోటకొండ లక్ష్మయ్య, ధైర్గులచలపతి, పసుపు నేటి వెంకటేష్, రాజీ బత్తల రాజా, భక్తుల వీరనాధ, బత్తల హరినాధ, చంద్రయ్య, మాడిరాజాలు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎం.పి. నాగార్జున మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు ఎంతో ఆనందంగాఉన్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న యుద్ధానికి అండగా నిలబడాలని ఉద్దేశంతో ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ రామాంజుల్ రెడ్డి, జిల్లా బిసిసెల్ అధ్యక్షులుమాడం నాగభూషణం. సాధు కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిలో 150 కుటుంబాలు చేరిక

### ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : నియోజవర్గంలోని మైలవరం మండలం దోమల గ్రామానికి చెందిన యనమల సుబ్బిరెడ్డి యనమల రామచంద్రుడు వారితోపాటు 150 కుటుంబాలు ఎన్డీఏ కూటమిలో అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కడప పార్లమెంటు కూటమి అభ్యర్థి భూపేష్ రెడ్డి వారి నాయకత్వం వారి సిద్ధాంతాలు వచ్చి ఎన్డీఏ కూటమిలో చేరుతున్నట్లు వారు తెలిపారు గురువారం జమ్మలమడుగు నియోజవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సి. ఆదినారాయణరెడ్డి గారి, కడప పార్లమెంట్ ఎన్డీఏ కూటమి ఎంపి అభ్యర్థి సి. భూపేష్ సుబ్బరామిరెడ్డి నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి నేడు మైలవరం మండలం, దొమ్మరనంద్యాల గ్రామంకు చెందిన యనమల సుబ్బిరెడ్డి, యనమల రామచంద్రుడు, యనమల శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెద్దిరెడ్డి, పాల సీను, చెంచు రెడ్డి, సింహం రఘు, సిలివేరు రాజా,కుమ్మర మూర్తి, కుమ్మరి గురు మోహన్, కుమ్మర ఆది నారాయణ, భీమిరెడ్డి రామ సుబ్బారెడ్డి, కంభం హరిబాబు, మరియు వారి అనుచర 150 కుటుంబాలు ఎన్డీఏ కూటమిలో చేరి పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. అనంతరం ఎన్డీఏ కూటమి అభ్యర్థులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాలు కాకుండా ప్రజలకు అన్ని రకాలుగా అనేక సంక్షేమ పథకాలు అందించేందుకు చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్డీఏ కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అభివృద్ధి చెందినప్పుడు అనేక రకాలుగా ప్రజలకు చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ప్రకారం అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు వైకాపా ప్రభుత్వంలో ప్రజలు ఒక్క సంక్షేమ పథకం అందికుండా వారి స్వార్థానికి వాడుకుని ప్రజలను గాలికి వదిలేసారని తెలిపారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే ప్రజల భవిష్యత్తు అన్ని రకాలుగా మెరుగుపడు తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు దేవగుడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి అభిమానికి సైకిల్ గుర్తు బహూకరణ




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ తెలుగుదేశంపార్టీ విజయం కోసం,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే దిశలో తనవంతు కృషి చేసిన ప్రొద్దుటూరు నందమూరి వీరాభిమాని, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహకు తెలుగుదేశంపార్టీ కేంద్రకార్యాలయం వారు పంపిన సైకిల్ గుర్తు టేబుల్ టాప్ స్టాండ్ ను తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితియువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రాము నాయుడు, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, బి.శ్రీనివాసులరెడ్డి, అమడాల ఓబుళరెడ్డి, నందమూరి అభిమానులు ఇ.సుధాకరరెడ్డి, కాసారపు సూరి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీని వీడి వైసీపీలో చేరిక



చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండపేట గ్రామంలో గురువారం శేషయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి 50 కుటుంబాలు పి. రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నాయి.వారందరికీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి వైసీపీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనను మెచ్చి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిగా జగనన్నను చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అంతకముందు చెన్నూరులోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.జగన్ మరల ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,వైస్ ఎంపిపి చిన్నా,అర్ వివిఎస్‌అర్,ఎంపీటీసీ నాగిరెడ్డి,సర్పంచ్ తుంగ చంద్రా యాదవ్,పుల్లారెడ్డి, ఎర్రసాని మోహన్ రెడ్డి,అల్లి శ్రీరామ్ మూర్తి, ఎం.రవీందర్ రెడ్డి, నిత్య పూజయ్య, శివయ్య యాదవ్, అబ్దుల్ రబ్, వారిష్, హస్రత్, జుమన్, సాదిక్, నిరంజన్ రెడ్డి, టి.ఎన్.చంద్రారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, కిరణ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వత్తలూరులో కూటమి జోరు

మొదటిపేజీ తరువాయి



గల్లంతవుతుందని, టిడిపి జనసేన బిజెపి పొత్తుతో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని, కావున ఉద్యోగ అవకాశాలు కావాలన్నా, మంచి రోడ్లు, మంచి పరిపాలన కావాలన్నా కూటమి అధికారంలోకి రావాలని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. నాలుగో నెంబర్‌లో ఉన్న గ్లాసు గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీ అభ్యర్థిని గెలిపించాలని, అలాగే పార్లమెంటుకు రెండవ నెంబరు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య యాదవ్, సిద్ధవటం సుబ్బరాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, యూనిట్‌ఇంచార్జ్ చుండు ఈశ్వర్ నాయుడు, రజనీకాంత్ రెడ్డి సిద్ధవటం చిన్న, నాగరాజు, నీలి ఈశ్వరయ్య, ముద్దా గంగిరెడ్డి, భీము శేఖర్ రెడ్డి, ఇందుకూరు రామ్మూర్తి, కాకర్ల ప్రభాకర్, నాగరాజ యాదవ్ తెలుగుదేశం, జనసేన, బిజెపి,సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సైకిల్ గుర్తు కు ఓటు వేయండి

### టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మునిసిపాలిటీ పరిధిలోని 22, 23, 24, 25వ వార్డుల ప్రాం తాల నందు ఎన్నికల ప్రచారం లో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్‌డి ఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారం లో కౌన్సిలర్ వైయస్ మహమ్మద్ గౌస్ జిల్లా వక్స్ బోర్డు మాజీ అధ్యక్షుడు బేపారి జాకిర్ అహ్వామ్మద్ మాజీ డైరెక్టర్ నిమ్మకాయల మున్నా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైయస్ జబీబుల్లా, ఖలీల్ బాషా బేపారి గౌస్ అహమ్మద్ బేపారి ఆరిఫ్ వైయస్ ఆరిఫ్ గౌస్ పీర్ మున్నా ఖలందర్ జాఫర్ సిమున్న ఇనాయతుల్లా ఖాదర్ జేకే సార్ నబీసామున్న రిజ్వాన్ ఫైసల్ మహబూబ్ బాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్,పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపికి ఓటు వేయ్యండి : రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక వైఎంఆర్ కాలనీలోని గురువారం సత్య నారాయణ స్వామి దేవస్థాన ప్రాంగణం లో గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, చిన్న మొత్తల పొదుపు సంస్థ,పోస్టల్ ఏజం ట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన గత పాలనకు వైసీపీ పాలనకు తారతమ్యాలు గుర్తించి రా నున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, అవినాష్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఏజంట్లు రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర రెడ్డి,కార్యవర్గ సభ్యులు నరాల శివారెడ్డి, డి.ఆదప్ప,ఆర్ మస్తానయ్య, వైసిపి నాయకులు బండి భాస్కర్రెడ్డి పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థి శ్రీధర్‌ను గెలిపించండి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఉమ్మడి జనసేన అభ్యర్థి శ్రీధర్ గెలుపు కోసం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు బిజెపి కార్యకర్తలు నాయ కులు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ప్రచారం సాయంత్రం 7 గంటల వరకు ఏకధాటి గావేల మంది జనాభాతో ప్రచారాన్ని ప్రారం భించడం కార్యకర్తలలో ఎలాంటి కసి ఉందో అభ్యర్థి గెలుపు కోసం అర్థమవు తుంది స్వచ్ఛందంగా భారీ స్థాయిలో పాల్గొనడం కేవలం వారికి ఉన్న నిబద్ధత ను తెలియజేస్తున్నది ఉదయం జనసేన పార్టీ అభ్యర్థిఅరవ శ్రీధర్ ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది తరువాత జబర్దస్త్ ఫేమ్ సద్దాం ప్రతి గడపను సందర్శించి అభ్యర్థి గెలుపు ఎంత అవసరమో తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ మాట్లాడుతూ కార్యకర్తలు వారు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రచారంలో ఎలాంటి అలసట లేకుండా ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేస్తూ ఉండటంతో చాలా సంతోషాన్ని కలిగిస్తుందని కచ్చితంగా విజయం సాధించడం జరుగు తుందని ఆయన తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ ఎంపీటీసీ నాగార్జున తెలుగు యువత రాష్ట్ర ఉపా ధ్యక్షులు కేకే చౌదరి జనసేన నాయకులు నరసింహ కాకర్ల సుబ్బరా యుడు కాకర్ల నాగార్జున తుంగచరన్ తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్య క్షులు వెంకటేశ్వరరాజు రాజంపేట తెలుగుదేశం యువత అధికార ప్రతినిధి బాల కృష్ణ బిజెపి నాయకులు వెంకటరెడ్డి తుంగ సుబ్బరాయుడు మండల అధ్య క్షుడు బాపూజీప్రతి గ్రామము నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

## బొజ్జ రోషన్న విస్తృత ప్రచారం



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండ లం లోని తంబలగొంది, గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో కొత్తపు మునిరెడ్డి, ఆధ్వర్యం లో బొజ్జరోషన్న మండల టిడిపి అధ్యక్షుడు మల్లి కార్జునరెడ్డి, నందగోపాల్ రెడ్డి గురువారం ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో బద్వేల్ నియో జకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా బొజ్జ రోశన్న ప్రజలను కోరారు, కడప పార్లమెంట్ టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తు పై ప్రతి ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈవియం నమూనా లతో ప్రజలకు అవగాహన కల్పించారు అగ్రహారంలో ఎంపీపీ ఇన్చార్జి పోతి రెడ్డి రెడ్డయ్య, జైక్రిష్ణారెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఋషికేశవ, పొత్తపి నరసింహ,ఈశ్వర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ బొజ్జరోషన్నకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు, రెడ్డిపల్లిలో రాధాకృష్ణారెడ్డి, చిలిపి కృష్ణా రెడ్డి, ఆధ్వ ర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు, కమలాకూరులో మన్యం మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బొజ్జరోషన్న కుమారుడు బొజ్జ కార్తీక్ ఇంటింటికి తిరుగుతూ తన తండ్రిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు కార్యక్రమంలో బిజెపి, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థికి ఘనస్వాగతం



మదనపల్లి,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం కాట్లాట పల్లి రోడ్డు నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ మ్మదును వైకాపా సీని యర్ నాయకులు బండి మనో హర్ కుటుంబ సభ్యులతో కలసి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. గురువారం సాయంత్రం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సంద ర్భాన్ని పురస్కరించు కొని బాణా సంచా కాల్చి,మంగళ హారతులు,గజమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా బండి మనోహర్ మాట్లాడుతూ 13న జరిగే సాత్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ విజయడంకా మ్రోగించడం ఖాయ మన్నారు. అలాగే తాము సైతం ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్,ఎంపీ అభ్యర్థి పి.వి.మిథున్ రెడ్డి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషిస్తామన్నారు. గడచిన ఐదు సంవత్సరాల సుపరి పాలనతోనే పేద, బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించ డానికి జగనన్న పాలనే నిదర్శన మన్నారు. రానున్న ఐదేళ్లు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు యధావిధిగా అందాలంటే తిరిగి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు. ఇందుకోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 35 వార్డు కౌన్సిలర్ ఎస్.వి. రమణ,కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు,తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమణమ్మ రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా సౌభాగ్యం

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా సౌభాగ్యమని మదనపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగన్ కాలనీ, అనప గుట్ట, బి.కె.పల్లి ఇతర చుట్టు పక్కల ప్రాంతాలలో పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఇందులో భాగంగా సుమారు1000 మంది కార్యకర్త లు బైక్ ర్యాలీ తో మల్లెల పవన్ కుమార్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని వైసీపీ, టిడిపి,జనసేన పార్టీలు కేంద్రంలోని బీజేపీతో అంటకాగుతూ రాష్ట్ర ప్రయో జనా లను గాలికి వదిలేశారని విమర్శించారు.అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాకరమవు తుందన్నారు. కావున మే 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపిస్తే మదనపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## కోనరాజుపల్లెలో డిసి గోవిందరెడ్డి ఆత్మీయ సమ్మేళనం

అట్లూరు మేజర్ న్యూస్ : అట్లూరు మండలంలోని మాడపూరు పంచా యతీ పరిధిలోని కోనరాజుపల్లెలో గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు ఆయన మాట్లా డుతూ సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బద్వేల్ నియో జకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధా రెండో సారి ఎమ్మెల్యే బరిలో నిలిచారని ఆమెను అత్యధిక మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలని అలాగే కడప పార్లమెంటు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు మాడపూరు పంచా యతీలో గత ఎలక్షన్ లాగే ఇప్పుడు కూడా పునరావృతం చేయాలని ఆత్మీయ సమ్మేళ నంలో గోవిందరెడ్డి నాయకులకు కార్యకర్తలకు ఆదేశించారు అనం తరం తేనేటి విందు రిటైర్డ్ హెడ్మాస్టర్ మద్దిక రామచంద్రారెడ్డి ,అంకిరెడ్డి, మహేశ్వర్ రెడ్డిలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముడమాల ప్రభాకర్ రెడ్డి అందూరి రామకృష్ణారెడ్డి, మాధవరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాజవోలు సుబ్బా రెడ్డి, ఆర్వి సుబ్బారెడ్డి, మునిరెడ్డి, శివారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పని ప్రదేశంలో కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారం



కలసపాడు మేజర్ : న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు గ్రామం లోని 18, 19, 20, 21 బూతులకు సంబంధించనా ఉపాధి హామీ కూలీలు వారు పనిచేస్తున్న పని దగ్గరకు వెళ్లి మజ్జిగను అంద జేసి గురువారం ఈవీఎం లను చూపించి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న గారికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అలాగే ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈవీఎంల చేత వారికి ప్రోత్సహించినట్లు తెలుగు దేశం కార్యకర్తలు తెలిపారు ఈ సందర్భంలో తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు మండలపార్టీ టిడిపి అధ్యక్షులు వెంకట రామి రెడ్డి, సలహాదారులు నాగేశ్వరరావు, 18వ బూతు ఇంచార్జ్ సలీం భాష 19వ బూతు ఇంచార్జ్ నాగేంద్రరావు, 20వ బూతు నాగేంద్రబాబు, 21వ బూతు వినోద్ కుమార్ రెడ్డి, శ్రావణ్‌కుమార్ రెడ్డి, కిరణ్,నవీను, శ్రీకాంత్, కిట్టయ్య, జిలాని, గుండమ్మల చంద్ర, మాబు వల్లి పాల్గొన్నారు.

## అరాచకం పోవాలంటే టిడిపి రావాలి

### ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



పెద్దమండ్యం, మేజర్ న్యూస్, మే9: పెద్దమండ్యం మండలంలో గురు వారం తంబళ్లపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు మహిళలు మన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివగుపల్లి సర్పంచ్ వాసవి టీడీపీ లోచేరారు అనతరం శివపురం సిద్దవారం, సి.గొల్లపల్లి రామ నాయిక్ తండా పంచాయతీ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తంబళ్ల పల్లి నియెజవర్గ ఎండిఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, నియోజకవర్గంలో అరాచక పాలన పోవాలంటే టిడిపి రావాలని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఒక అవకా శం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి (బీజేపీ)కి కమలం గుర్తుకు ఓటు చేచి గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, మండల కన్వీనర్ బిల్డర్ రమణ, నియోజకవర్గ పరిశీల కులు సీడ్ మల్లికార్జున, టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి యువతకు అవగాహన తరగతులు

కడప రూరల్, మేజర్‌న్యూస్ : కడప కథోలిక మేత్రాసనం ఆదేశాల మేరకు నగర శివారు ప్రాంతం రామాంజనేయ పురంలో ఉన్న పాస్టరల్ సెంటర్ నందు నేడు 10 వతేదీ శుక్రవారం నుంచి 11 వతేదీ శనివారం వరకు రెండు రోజుల పాటు జిల్లాలోని యువతీ యువకులకు వివాహ తర్ఫీదు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ వర ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ శిక్షణా అవగాహన తరగతులు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటాయని చెప్పారు ఈ సదస్సులో డాక్టర్లు , న్యాయ వాదులు, పోలీసు అధికారులు, సిస్టర్స్, ఫాదర్లు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు కావున వివాహాలు చేసుకున్న వారు,చేసుకో బోతున్న యువతీ యువకులు తప్ప కుండా ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు దూరం నుంచి వచ్చే యువతకు రెండు రోజుల పాటు ఉచిత భోజనం,వసతి కల్పించబడు తుందని చెప్పారు ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫాదర్ వర ప్రసాద్ తెలిపారు వివరాలు కోసం ఈ సెల్ ఫోన్ నెంబర్ : 7013 371795 ను సంప్రదించాలని చెప్పారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 16 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

### అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో 16 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసినట్లు అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.గురువారం క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసిన వారికి వైద్యులు విజన్ టెస్టులు నిర్వహించిన అనంతరం వారి వారి ఇండ్లకు పంపడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లయన్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ పట్టణ గ్రామీణ పేదలు అంధత్వం మరియు కంటి చూపు తగ్గడం లేదా కంటిలో శుక్లం రావడం తదితర సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి మదనపల్లి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా క్యాటరాక్ట్ సర్జరీలు చేస్తూ అంధత్వాన్ని దూరం చేయడం జరుగుతోందని చెప్పారు.లయన్ డాక్టర్ నివేదిత ఆధ్వర్యంలో విజయవంతంగా సర్జరీలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.ఇప్పటికే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వందలాది మంది దృష్టిలోపాలను సరిదిద్దిన చరిత్రను సొంతం చేసుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆది ఆధ్వర్యంలో 20 మంది ఆర్ఎంపీ డాక్టర్లు ఎన్డీఏలో చేరిక



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని దాదాపు 20 మంది ఆర్ఎంపీ డాక్టర్లు జమ్మలమడుగు నియోజకవర్గ ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్డీఏ కూటమిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి బిజెపి జనసేన ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రధాని మోడీ రాష్ట్రానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడతారని ఎన్డీఏ కూటమి గెలిస్తేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మెరుగైన సంక్షేమ ఫలాలు వస్తాయని వారు తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యేగా ఆది నారాయణ రెడ్డిని మరియు కడప ఎంపీగా భూపేష్ రెడ్డి గెలుపునకు తామంతా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. వీరిద్దరి గెలుపుకు తామంతా కష్టపడి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ కరిముల్లా, శ్రీనివాసమూర్తి, శేషగిరిరావు, పెద్దపసువుల చంద్ర, అమీర్ భాషా, వినోద్ తదితరు డాక్టర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి అభ్యర్థులను గెలిపించండి



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మండలంలోని పి వెంకటాపురం 3 వార్డులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి క్రాంతి ప్రియా రెడ్డి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా ప్రకటిస్తూ, ప్రజల్లో మమేకమై ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చిన ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి సుదీర్ రెడ్డి లా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, మరొకసారి జగనన్న ముఖ్యమంత్రి తీసుకోవాల్సిన బాధ్యత మన అందరిని తెలియజేశారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి : పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్: కడపలోని బిల్డప్ వద్ద ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే కాంగ్రెస్ బహిరంగ సభకు పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలనీ కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు కడపలో 10 గంటలకు నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పాల్గొంటా రని ఆయనతో పాటు ఏఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి సి.డి. మయప్పన్ తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొంటారని కావున నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# చంద్రబాబుది పెత్తందారుల కూటమి

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు వైద్యం అందిస్తూ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని అన్నారు. 600 రకాల పౌర సేవలు అందించే సచివాలయాలు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. పింఛ ప్రాజెక్టు ఇప్పటికే 90 శాతం పూర్తయిందని, తాము మరల అధికారంలోకి రాగానే గాలేరు-నగరి ప్రాజెక్టును రైల్వే కోడూరు వరకు తీసుకొస్తామని, అన్నమయ్య డ్యాం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 ఎంపీ స్థానాలలో వైసీపీ ని గెలిపించాలని, మంచికి మారు రూపం గా నిలుస్తున్న అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని, ఉత్సాహవంతుడు, సౌమ్యుడు, యువకుడు అయిన పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రాజంపేట ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమ ర్నాథ్ రెడ్డి, వైసిపి ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


## Format C-1

(for candidate to publish in Newspapers TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate **MULALA CHIDAMBAR REDDY** **son of **M. RAMAKRISHNA REDDY** Aged 60 years, resident of 5/2, R.K.R. Nagar, Guttapalli, Sambepalli (M), ANNAMAYYA DISTRICT, ANDHRA PRADESH

Name of political party : **INDIAN PRAJA CONGRESS PARTY**

(Independent candidate should write "Independent" here)

Name of Election : A.P. LEGISLATIVE ASSEMBLY

*Name of Constituency: **128 – RAYACHOTY ASSEMBLY**

I, MULALA CHIDAMBAR REDDY (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **Hon'ble Judicial First Class Magistrate Court.** | **C.C.No.37/2023** | **Under Trial** | **U/Sec.420, 506 r/w. 34 IPC Cheating case** |
| 2 | **City Civil Court, Hall NO.61, Bangalore** | **S.C.856/2018** | **Under Trial** | **U/Sec.448, 506B of IPC & 5,27 & 28 of Arms Act. House Trespass** |
| 3 | **Addl. Judicial First Class Magistrate Court, Rayachoty** | **C.C.No.654/2023** | **Under Trial** | **U/Sec.353, 384, 342, 506 r/w. 34 IPC Extraction** |

(B) Details about cases of conviction for criminal offences:

| Sl. No. | Name of Court & Date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- M. CHIDAMBAR REDDY**
**MLA CONTESTING CANDIDATE, 128- RAYACHOTY AC (AP)**

# ఎన్నికల హడావిడిలో అధికారులు అదే అదునుగా రెచ్చిపోతున్న భూకబ్జాదారులు

## సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దలపల్లె బాలు డిమాండ్





బద్వేలు మేజర్‌న్యూస్: బంధు ప్రీతి కుల ప్రీతితో ప్రభుత్వ భూములను కబ్జాదారులకు, అప్పచెప్తున్న సి కొత్త పల్లి పొలం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి (సిపిఐ) మామూళ్ల మత్తులో పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్న బద్వేల్ ఎమ్మార్వో. (సిపిఐ)సి.కొత్తపల్లె పొలం ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలి ప్రభుత్వ అధికారులు ఎన్నికల హడావిడిలో ఉండడాన్ని గమనించిన భూకబ్జాదారులు బద్వేల్ మండలం సి.కొత్తపల్లె పొలంలో వందల ఎకరాల భూములను యదేచ్చగా ఆక్రమించి కంచవేసి చెట్లు నాటి పరిమిషన్ లేకుండా మట్టితోలుతూ రెవెన్యూ అధికారులను కొనేస్తామనే అహంభావంతో కబ్జా చేస్తున్న పట్టి పట్టినట్టు రెవెన్యూ అధికారులు వ్యవహరించడం సరైనది కాదని ఆక్రమించిన భూములకు ప్రభుత్వ భూములని బోట్లు ఏర్పాటుచేసిన ఆ బోర్డులను సైతం పీకి పడేసి ఏదేచ్ఛగా కంచవేసినా అధికారులు పట్టి పట్టినట్టు మామూళ్ల మత్తులో మునిగి తేలుతూ బంధు ప్రీతి కుల ప్రీతితో వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి వందల ఎకరాల భూములను తన చేతివాటం ప్రదర్శించి కబ్జాదారులకు కట్టబెట్టడం సరైనది కాదని తక్షణం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేలు పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు డిమాండ్ చేశారు. సి.కొత్తపల్లి పొలంలో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండడాన్ని గమనించిన వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి తన బంధువులకు తన కులం వారికి అనేకమందికి మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల స్థలాలకు తప్ప ప్రభుత్వం భూములు ఇవ్వడానికి వీలు కానప్పటికీ ఎకరాలు ఎకరాలు నేనున్నానంటూ కట్టబెడుతున్నాడని ఇదేమని అడిగినప్పుడు ప్రభుత్వ బోర్డులు పెట్టాం అని చెప్పుకుంటూ కబ్జాదారులకు సహరిస్తున్నాడని అతని హామాంలో బద్వేలు ఎమ్మార్వో పట్టీ పట్టనట్టు వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏమిటో అందరూ గమనిస్తున్నారని తక్షణం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి ప్రభుత్వ బోర్డులు పీకి వేసి భూములను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేనిపక్షంలో ఎన్నికల అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సి.కొత్తపల్లె పొలంలో జరిగిన కబ్జాలపై ప్రత్యేక ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# విజయవంతంగా మెగా రక్తదాన శిభిరం



సుండుపల్లి, మేజర్‌న్యూస్ : సుండుపల్లి మండల కేంద్రం భైరవగుట్ట దగ్గర జమ్ జమ్ హొటల్ నందు ఆ హొటల్ యజమాని షేక్ నదీమ్ సహకారంతో ప్రముఖ సంఘ సేవకుడు సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కారణంగా రక్త కొరత చాలా అధికంగా ఉందని అందు కోసమే ఈ మెగా రక్తదానం ఏర్పాటు చేయవలసి వచ్చిందని, ఇందులో 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకులు షేక్ నదీమ్, సయ్యద్ అహ్మద్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి సుండుపల్లి మండల ఎస్సై షేక్ హుస్సేన్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమం చేయడం చాలా అభినందనీయమని, తను కూడా సంవత్సరానికి రెండు సార్లు క్రమం తప్పకుండా రక్తదానం చేస్తానని తెలియజేశారు మరియు రక్తదానం చేసిన రక్త దాతలందరికీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బీడీ నాయక్, హబీబ్, షారుక్, ముజీబుర్రెహ్మాన్, ఖాలిద్, పల్లవి, ముహమ్మద్, గణేష్, సంతోష్, షారిక్, నయీమ్, దిలీప్, కిషోర్, చెన్న క్రిష్ణ, అబ్దుర్రెహ్మాన్,మంజునాథ్, సమీర్, ఇలియాజ్, ఫయాజ్, మరియు దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వెంకట్ , నరేష్, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి జరిగి ఉంటే వైసీపీకి ఓటేయండి

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ఇంటి,ఇంటికి లబ్ధి, నియోజకవర్గంలో అభివృద్ధి జరిగి వుంటే వైసీపీకి ఓటేయాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు బొల్లవరంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గత ప్రభుత్వాలకు, వైసీపీ పాలనకు వత్యాసాన్ని గమనించాలని తెలిపారు. కరోనా కష్ట కాలంలో కనిపించని వరదరాజులరెడ్డి ప్రస్తుతం ఓట్ల సమయంలో ప్రజల ముందుకు వచ్చి ఓట్లడుగుతున్నారని, గతంలో ఆయన 25 సంవత్సరాలు ఎమ్మెల్యే గా వుండి అభివృద్ధి చేయని వ్యక్తి ప్రస్తుతం ఏ రకంగా అభివృద్ధి చేస్తారని విమర్శించారు. కావున ప్రజలు గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, అవినాష్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ ఛైర్పర్సన్ భీముని పల్లి లక్ష్మి దేవి, కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, వెంకటేశ్వర దేవస్థానం ఛైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి, మురళీకృష్ణ యాదవ్, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మే 13న జరిగే పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి

చెక్ పోస్టు లు విసిట్ చేసి డబ్బు, మద్యం అక్రమ రవాణా పై ముక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు. రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి పక్కగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కౌంటింగ్ సరళి సీసీ టీవీ కెమెరా పర్యవేక్షణలో సాగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మే 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రచార కార్యక్రమాలు పూర్తిగా ఆపివేయడం జరుగుతుందని సాయంత్రం 6 తర్వాత ఎటువంటి ప్రచారం నిర్వహించరాదన్నారు. మే 13వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆరు గంటల వరకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ పార్టీల ఏజెంట్లు ఉదయం 5:30కే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. జిల్లాలో 80శాతం పైగా పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని ఓటర్లు తమ వంతు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకుని ఎటువంటి గొడవలకు తావు లేకుండా ఓటు వేసి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



సిద్ధవటం , మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో గురువారం టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి బ్యాలెట్ నమూనా తో అవగాహన కల్పించారు ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ,రాష్ట్ర బీసీ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్రప్రతాప్ నాయుడు, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం బ్యాలెట్ నమూనా 2 నెంబర్ పై ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఓటర్లకు తెలియజేశారు మరియు రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తు బ్యాలెట్ నమూనా 2 నెంబర్ పై ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఇద్దరు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, శ్రీకాంత్ నాయుడు, దశరథ నాయుడు, నరసింహులు నాయుడు, యూత్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాచమల్లుకు తోడుగా తనయుడు రాఘవేంద్రుడి ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డికి శాసనసభ అభ్యర్థిగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి మద్దతుగా గురువారం మోడంపల్లి నందు స్థానిక నాయకులు ఏర్పాటు చేసినటువంటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,యువత, అభిమానులు హాజరై ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆ ప్రాంత యువత రాఘవేంద్రారెడ్డికి పూల మాలలు వేసి శాలువాతో సన్మానించారు.

# కూటమి సెల్ఫ్ గోల్ వేసుకోనుందా?

## కొత్త అల్లుళ్ల పెత్తనం - మునగనున్న కూటమి
## అసంతృప్తి లో నాయకులు,కార్యకర్తలు
## ఇదేమి రాజకీయం అంటూ విమర్శలు

పుల్లంపేట,మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూటమి పార్టీ కొన్ని మండలాలలో సెల్ఫ్ గోల్ వేసుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పుల్లంపేట మండలంలో పార్టీ కోసం కష్టపడే వారిని కాకుండా చివరి నిమిషంలో వచ్చే కొత్త అల్లుళ్ళ పెత్తనం తో కూటమి లో కుదేలు తప్పదనే సంకేతాలు వస్తున్నాయి. ఇంత కాలం పార్టీకి పనిచేసే నాయకులను, కార్యకర్తలను విస్మరిస్తూ ఎన్నికల సమయంలో ఫోజులు కొట్టే వారికే జై కొడుతూ అసలైన వారిని పక్కన పెట్టడం తో మెజార్టీ నాయకులలో అసంతృప్తి తాండవిస్తుంది.అసలు ఈ చర్యల వలన మండలం లో కూటమికి నష్టం తప్పదు అనే సంకేతాలు జోరుగా వినిపిస్తున్నాయి.అసలు ఈ రాజకీయ వ్యవహారమే అర్థం కాని అనేక మంది నాయకులు ,కార్యకర్తలు తలలు పట్టుకుంటూ ఇన్ని రోజులు పార్టీ కోసం పడ్డ కష్టం బూడిద లో పోసిన పన్నీరు కాబోతుంది అని లోలోపణ మదన పడుతున్నారు.మరి కూటమిలో నాయకులను ఎవరు మచ్చిక చేస్తారో తెలియదు కానీ ,శుక్రవారం జరిగే పుల్లంపేట ప్రచార కార్యక్రమంలో ఈ అసంతృప్తి బయటపడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## సంక్షేమ పాలన కోసం జగనన్నను మరోసారి గెలిపించుకుందాం

### వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : సంక్షేమ పాలన కోసం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని మదనపల్లె నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలో 16వ వార్డు పరిధిలో కౌన్సిలర్ రాజేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా నిస్సార్ అహ్మదుకు కౌన్సిలర్ రాజేష్ బాణసంచా,పూలమాలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ తన సుదీర్ఘ ప్రజా సంకల్ప యాత్రలో సీఎం జగన్మోహన్ రెడ్డి నిరుపేదల కష్టాలను ప్రత్యక్షంగా తిలకించి,అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల కష్టాలను తీర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందజేశారన్నారు.అనంతరం కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి వైకాపాను ఆదరించాలన్నారు.తెలుగుదేశం పార్టీ బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.13వ తేదీన జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసులు, ఎర్రబాబు,నరహరి,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## బత్యాల సుడిగాలి పర్యటన



పెనగలూరు, మేజర్ న్యూస్: పెనగలూరు మండలంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బతల చెంగల్ రాయుడు సుడిగాలి పర్యటన చేశారు. మండల పరిధిలోని గట్టువారిపల్లి, తూరుపు పల్లి, ఈటమార్పురం, కొత్తశింగనమల, సిద్దవరం తిరుమలరాజు పేట, నాగాపేట,ఎగువ సిద్ధవరం, దిగువసిద్ధవరం, నడిపిసిద్ధవరం, కంబాలకుంట గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు టిడిపిలో చేరారు. అలాగే మరికొందరుతో మంతనాలు నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యేకు గ్లాసు గుర్తుపై, ఎంపీకు కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ను మరియు ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వర్యులు,కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.బత్యాల గారి నేతృత్వంలో ఈటమార్పురం గ్రామంలోని దొంక పెంచలయ్య, దొంక నారాయణ, దొంక చంద్ర, దొంక మల్లికార్జున్, చాపల వెంకటేష్ గార్ల ఆధ్వర్యంలో 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది., అలాగే పలు గ్రామల్లో ప్రముఖ వైసీపీ నాయకులతో మంతనాలు నిర్వహించి తెలుగుదేశం పార్టీలో చేరి ఈ సారి కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపిద్దాం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు మేళతాళాలతో పూలుచల్లుతూ బాణసంచా పేలుస్తూ కర్పూర హారతులతో నీరాజనం పలుకుతూ శాలువాలు కప్పి గజమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగోతు రమేష్ నాయుడు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి యల్లటూరి శ్రీనివాసులు రాజు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు, బత్యాల గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేలు చేసిన ప్రభుత్వాన్ని గెలిపించుదాం

## వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లుకు





రాజుపాళెం,మేజర్‌న్యూస్: గడిచిన ఐదేళ్ల కాలంలో మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామని వైసిపి పార్టీ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు గురువారం రాత్రి కొర్రపాడు గ్రామంలో జరిగిన రాచమల్లు రోడ్ షో ప్రచారానికి వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు హర్షద్వానాలు పలికారు. క్రేన్ సహాయంతో రాచమల్లుకు వైసిపి పార్టీ రంగుతో కూడిన గజమాలతో పెద్ద ఎత్తున సత్కారం లభించింది. రోడ్ షో కార్యక్రమంలో రోడ్డు పొడవునా జన సందోహంతో కనిపించింది. ఈ సందర్భంగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చెప్పిన హామీలన్నీ నెరవేర్చిన వైసిపి పార్టీకి ప్రజలు మళ్ళీ పట్టం కడతారన్నారు. చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలను జనం నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అన్ని వర్గాలకు జగనన్న ప్రభుత్వంతో న్యాయం జరిగిందన్నారు. కొర్రపాడు గ్రామంలో మైనార్టీల కోసం మసీదు నిర్మాణం, రామాలయ అభివృద్ధికి కృషి, ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని 80 లక్షల నిధులు మంజూరు చేయించామన్నారు. గతంలో దొరసానిపల్లి నుంచి కొర్రపాడు గ్రామానికి తాగునీటి అవసరాలకు పైప్ లైన్ నిర్మాణం చేసింది వరదరాజుల రెడ్డి కాదన్నారు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి అన్న కృషి వల్ల గతంలో తాగునీటి అవసరాలు తీరాయి అన్నారు. మేలు చేసిన ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు జగనన్న ప్రభుత్వంలోనే మైనార్టీలకు అభివృద్ధి జరిగిందన్నారు ఈఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు రోడ్ షో ప్రచార కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మండల వైసీపీనాయకులు బాణా వెంకట కొండారెడ్డి, ఉప ఎంపీపీ సుబ్బరత్నమ్మ మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఓటమి భయంతోనే వైసిపి దాడులు : దాసరిపల్లి జయచంద్ర రెడ్డి




ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు టిడిపి కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలచెరువులోని కేజీఎన్ కళ్యాణ కళ్యాణమండపంలో కొందరు వైసీపీ అల్లరిమూకలు టీడీపీ నాయకులపై దాడులు చేయడం హేయమైనచర్య అని అన్నారు. రానున్న ఎన్నికలలో నాకు రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజాదారణను చూసి ఓర్వలేని పెద్దిరెడ్డి కుటుంబం ఓటమి భయంతో కొందరు అల్లరి మూకలను ఉసిగొల్పి దాడులు చేయించడం చేతగానితనమని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నియోజకవర్గం ఖాళీ చేసే సమయం ఆసన్నమైంది వచ్చే రెండు రోజుల్లో ప్రజలే ఓట్లతో బుద్ధి చెబుతారని ఐదేళ్లలో మీరు చేసిన అరాచకాలపై సహనంతో ఉన్న ప్రజలు తొందరలోనే మిమ్మల్ని తరిమే సమయం ఆసన్నమైందని అన్నారు. ఇక్కడ ఉన్న వైసిపి కార్యకర్తలకు కానీ నాయకులకు కానీ మనం ఒకచోట ఉండాల్సిన వాళ్లు ఎక్కడ నుంచో వచ్చిన వారికి తొత్తులుగా ఉండడం మానుకోవాలని అన్నదమ్ములుగా ఉండాల్సిన మనం ఎవరి కోసమో కేసులు బానాయించుకుని జీవితాలు పాడు చేసుకోవడం ఎందుకని స్థానికంగా ఉన్న మనం కలసికట్టుగా ఉండి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికలలో టిడిపి గెలవడం ఖాయం అని వైసిపి ఇంటికి వెళ్లడం ఖాయమని త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

## న్యాయాన్ని గెలిపిస్తారో నేరాన్ని గెలిపిస్తారో మీరే నిర్నేతలు

### కడప ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిలారెడ్డి



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్: ఈ ఎన్నికలు న్యాయానికి నేరానికి జరుగుతున్నవని న్యాయాన్ని గెలిపిస్తారో నేరాన్ని గెలిపిస్తారో మీరే నిర్నేతలు అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర దేవాలయం వద్ద నిర్వహించిన సభలో మాట్లాడుతూ నేను మీ రాజశేఖర్ బిడ్డను కడప ఎంపీగా పోటీ చేస్తున్న పులివెందుల ప్రజల ఆశీర్వాదం కావాలని అన్నారు. ఓటుతో పాటు తమ అభిమానాన్ని ఆప్యాయతను తనపై మెండుగా కురిపిస్తారని సంపూర్ణ విశ్వాసంతో నిలబడింది రాజశేఖర్ రెడ్డి బిడ్డ అని అన్నారు. రానున్న ఎన్నికలు న్యాయానికి నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈరోజు కడప ఎన్నికలు న్యాయానికి నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని ఆమె అన్నారు. వివేకానంద రెడ్డి రాజశేఖర్ రెడ్డి తమ్ముడు రామునికి లక్ష్మణుడు ఎట్లో రాజశేఖర్ రెడ్డికి వివేకానంద రెడ్డి అట్లాగ అని అన్నారు. 40 ఏండ్లు ఈ గడ్డపై ప్రజలకు ప్రజా సేవ చేసిన నాయకుడు వైయస్ వివేకానంద రెడ్డి ఎప్పుడు ఎవరు ఏ కష్టంతో ఆయన దగ్గరికి వెళ్లిన గంటల తరబడి అయినా కూడా ఆ పనిని సాధించి పెట్టేవాడని అన్నారు. అలాంటి వివేకానందరెడ్డి హత్య జరిగి ఈనాటికీ ఐదేళ్లు పూర్తి కావస్తున్న ఎటువంటి పురోగతి లేదని వివేకానందరెడ్డి బిడ్డ డాక్టర్ సునీత న్యాయం కోసం తట్టని తలుపు లేదు ఎక్కని కోర్టు మెట్లు లేవు తిరగని పోలీస్ స్టేషన్ లేదు దీనికి కారణం నేరస్తులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన అధికార బలంతో కొమ్ము కాస్తుండటమే అని అన్నారు. ఐదేళ్లు అవుతున్న ఇంత వరకు న్యాయం జరగకపోవడంతో ప్రజా క్షేత్రంలోనైనా న్యాయమైన జరుగుతుందని ప్రజల ముందుకు వచ్చామని అన్నారు. హత్య జరిగిన రోజు మాకు తెలియదు ఎవరు హత్య చేశారని ఆరోజు అవినాష్ రెడ్డి గెలుపు కోసం తాము ప్రచారం కూడా చేశామని అన్నారు. అనంతరం సీబీఐ విచారణలో ఎంపీ అవి నాష్ రెడ్డి హస్తం ఉన్నట్లు సీబీఐ సాక్షాదారాలతో సహా చెబుతున్నదని అన్నారు. వివేకానంద రెడ్డిని అత్యంత పాశవికంగా ఏడుసార్లు గొడ్డలితో నరికితే ఇల్లంతా రక్తపుమరకలతో ఉంటే సాక్షి పేపర్లో గుండెపోటుని ప్రచారం చేసింది ఎవరని అప్పుడు సాక్షి ఛానల్ నడుపుతున్నది ఎవరు భారతి రెడ్డి కాదా అని ఆమె నిలదీశారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి న్యాయాన్ని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద రెడ్డి సతీమణి వైయస్ సౌభాగ్యమ్మ, కుమార్తె వైయస్ సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. తులసిరెడ్డి, పులివెందుల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ధ్రువకుమార్ రెడ్డి

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

## సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని

బద్వేలు మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అలాగే ఇండియా కూటమి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల రెడ్డిని, బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతిని గెలిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పట్టణ నాయకుడు ముడియం చిన్ని అన్నారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనం నందు సిపిఎం నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సమా వేశాన్ని ఉద్దేశించి సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని మాట్లాడుతూ 2024 ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అలాగే ప్రజాస్వావ్యాన్ని కూడా కాపాడవలసిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని ఆయ ఎన అన్నారు. గత ఎన్నికలలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోనే వైఎస్ ఆర్ ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు రాష్ట్రం అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారన్నారు రాష్ట్రానికి సంబంధించినటువంటి విభజన చట్టంలో పొందుపరిచినట్లు ఉంటే హామీలలో కేంద్రంపై పోరాడి రాష్ట్రానికి రావాల్సినటువంటి నిధులు నిక్కరజాలాలు పైన ఒక్క మాటంటే ఒక మాట మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు అలాగే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తీరని ద్రోహం చేశారని గత ఎన్నికల సమయంలో నరేంద్ర మోడీ తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఇచ్చినటువంటి హామీలు ఏమయ్యాయని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కాబట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి వైయస్సార్ సిపి ప్రభుత్వాన్ని అలాగే కేంద్రంతో ఎన్డీఏ కూటమి జతకట్టినటువంటి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన అన్నారు 2024 ఎన్నికలకు సంబంధించి అటు వైసీపీ ప్రభుత్వం ఇటు ఎన్డీఏ కూటమి జతకట్టినటువంటి బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీలను ప్రచార సందర్భంగా ప్రజలు మేధావులు విద్యావంతులు ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు గతంలో దొంగ హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చకుండా మరలా ప్రజలను మోసం చేసే దానికి దొంగ హామీలను ఇస్తున్నటువంటి ఈ ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్రానికి రావాల్సి




నటువంటి ప్రత్యేక హెూదా కడప ఉక్కు పరిశ్రమ రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ విశాఖ రైల్వే జోన్ పెండింగ్ ప్రాజెక్టులు ఇలాంటి ఏమి అమలు చేయకుండా మేము మరల అధికారంలోకి వస్తే ఈ పనులు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేయడానికి వస్తున్నారని ఇలాంటి వారి మయ మాటలు ప్రజలు ఎవరు నమ్మొద్దని ఆలోచించి ఈ రాష్ట్రానికి కమ్యూనిస్టులతో పాటు జతకట్టినటువంటి కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అటు పార్లమెంటుకు పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల రెడ్డి ని గెలిపించాలని అలాగే బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి విజయజ్యోతిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు వీరు గెలిస్తే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసి ఈ రాష్ట్రానికి రావాల్సినటువంటి విభజన చట్టంలో పొందుపరిచినటు వంటి హామీలను సాధించుకోవడానికి అవకాశంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి విజయ జ్యోతిని గెలిపిస్తే బద్వేలు అభివృద్ధి పథంలో ముందుంటుందని కావున వీరుని గెలిపించాలని కోరారు. వైసీపీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మోక్షమ్మ అనంతమ్మ సిపిఎం నాయకులు అంజి నాగేంద్ర సురేంద్ర ఖలీల్ కుమార్ ఫాతిమా విజయలక్ష్మి రామలక్ష్మమ్మ తులసమ్మ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తలరాతను మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి

## ఏపి దళితవేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ యోహాను పిలుపు



కలసపాడు మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బాధ్యతగల పౌరులందరూ తమ ఓటు విలువ తెలుసుకుని తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించు కోవాలని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ యోహన్ పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన కలసపాడులో బాస్ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కిన్నెర శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశం నందు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ ఒద్దెపోగు యోహాను మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది, చైతన్యం కలిగిన యువత ప్రజల క్షేమం కోరే మంచి నాయకుడికి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన భాధ్యత మన అందరి పై ఉందని గుర్తుచేశారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా రాజ్యాంగ బద్ధంగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సరైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కలలు నెరవేర్చిన వారవుతారని, ప్రతి ఒక్కరూ ఆలోచించి ఐదు ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ ఓటును సరైన వ్యక్తిని ఎన్నుకునేందుకు మనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన గొప్ప వరమని దీనిని వృధా చేయకుండా మన విలువైన ఓటును అమ్ముకోకుండా డబ్బుకు ముందుకు లొంగకుండా తమ అమూల్యమైన ఓటును వేసి నప్పుడే మనకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సొంతం చేసుకున్న వారవుతారన్నారు. కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ భ్రష్టు పట్టిస్తున్నారనీ, అలాంటి వారిని తరిమి కొట్టి, నేటి యువత దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం నిఖార్సైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే మన ఓటు విలువను సక్రమంగా సద్వినియోగం చేసుకున్న వారలమవుతమని పేర్కొన్నారు.

# స్నేహిత అమృత హస్తం విద్యార్థుల విజయకేతనం



పులివెందుల మేజర్‌న్యూస్: స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సహకారంతో పాలీసెట్ ప్రవేశ పరీక్ష లో విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. గత నెల 27 న ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్ నుండి 200 మంది పాలీసెట్ -2024 ప్రవేశ పరీక్షకు హాజరు కాగా అన్నారెడ్డి నేత్రా రెడ్డి 108 మార్కులతో 528 ర్యాంకు సాధించి మొదటి స్థానం సాధించారు. 35 మంది 25 వేల లోపు ర్యాంకు లు సాధించారు. వీరితో పాటు మొత్తం 180 మంది పాలీసెట్ కౌన్సిలింగ్ కి అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి గురువారం ఉత్తమ ర్యాంకు సాధించిన నేత్రా రెడ్డి కి ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి,ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం క్రిష్ణారెడ్డి, నరేంద్ర గుప్తా, శేష మహేశ్వరమ్మ, శ్రీదేవి, శ్యామ్ కుమార్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, రామాంజనేయులు, శివ గంగాధర్ రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా మెమెంటో అందజేసి నేత్ర కి అభినందనలు తెలిపారు.మిగిలిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తలిదండ్రులు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

# బీబీ అయేషాకు డాక్టరేట్ పట్టా ప్రధానం

చిన్నమండెం మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఉర్దూ విభాగంకు చెందిన జి. బీబీ అయేషా అనే పిహెచ్.డి. విద్యార్థిని ప్రొఫెసర్ ఎం. అమీనుల్లాహ్ మార్గదర్శనంలో "దక్షిణ భారత దేశంలో ఉర్దూ నవలలు - 1960 తరువాత " అనే అంశం పై తమ పరిశోధన గ్రంధాన్ని సమర్పించింది. ఈ మేరకు యూనివర్సిటీ నిబంధనల ప్రకారం నిర్వహించిన వైవా ను విజయవంతంగా పూర్తి చేయడంతో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ డాంల్లా నాయక్ ఆమెకు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం మల్లూరు గ్రామంలోని వ్యవ సాయ కుటుంబానికి చెందిన అబ్దుల్ కరీం, హసీనా దంపతుల ప్రథమ కుమార్తె జి. బీబీ అయేషా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నందు ఇంటిగ్రేటెడ్ ఎం.ఏ.ఉర్దూ మరియు ఎం.ఫిల్‌ను పూర్తి చేశారు. ఈమెకు డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# జాతీయ రెఫరీ సెమినార్‌లో పోరుమామిళ్ల క్రీడాకారులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : న్యూ ఆంధ్రప్రదేశ్ టెక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియం లో ఈనెల 3.4.మరియు 5 వ తేదీలలో జరిగిన రెఫరీ సెమినార్ కు పోరుమామిళ్లకు చెందిన7 మంది టెక్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు . ఈ సెమినార్ కు దేశవ్యాప్తంగా 150 మంది క్రీడాకా రులు పాల్గొన్నారని అలాగే ఇంటర్ నేషనల్ క్లాస్ 1 రిఫరీ తిరుమల్ జయపాల్ శిక్షణ ఇచ్చారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.ఇందులో రిఫరీస్ గా 1 దిలీప్ 2. కడియం సుబ్బారాయుడు 3.మహమ్మద్ మహీర్ 4. జగన్నాథం చైతన్య 5.సాజిద్ 6. సారియ రిఫ్రెషర్ గా ఉదయగిరి అమర్నాథ్ లు పాల్గొన్నారు. ఈ సెమినార్ లు టేక్వాండో రాష్ట్ర అధ్యక్షుడు అచ్యుత్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ , రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ నాయబ్ రసూల్ పాల్గొన్నారని తెలిపారు.

# టిడిపిలో చేరిన మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్లా



కడప సిటీ మేజర్ న్యూస్: మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్లాకు కండువా కప్పి పార్టీలోకి స్వాగతిం చిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి కడప నియో జకవర్గ అభ్యర్థి ఆర్ మాధవి. అదే విధంగా జానసేన నాయకులు సుంకర శ్రీనివాసులు, మౌనిక, రహ్మతుల్ల, జయకుమార్, అర్ఫుల్ల, బండి ప్రభాకర్,మన్సూర్,జావేద్, శివకోండా రెడ్డి,జిలానీ బాషా, ఖాసిం, సర్కార్, అర్జున్, బిట్ట శ్రీధర్, ఉస్మాన్,వలి,తదితర టిడిపి,బీజేపీ, జనసేన ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆరీఫుల్లా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలన్ని పేద వర్గాలకు మేలు చేసేవిగా ఉన్నాయని, రాబోవు ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. ప్రజలు కూడా కూటిమిని గెలిపిస్తే దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.

# ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపే మా లక్ష్యం బారెడ్డి

## నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని ఎగువతములపల్లెలో బా రెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ని ప్రజలకు వివరిస్తూ, మోదీ చంద్రబాబు సహాయం తో కలసపాడు మండలం సంపూర్ణ అభివృద్ధి జరగాలంటే, బద్వేలు నియోజకవర్గ బీజేపీ - టీడీపీ - జనసేన ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న కమలం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన బా రెడ్డి నారాయణరెడ్డి ఇంటింటి ప్రచారంలో భాగంగా తెలుగుదేశం నాయకులతో ప్రజలు వారి ఇబ్బందులను, సమస్యలను, విన్నవించుకోగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మీ ప్రతీ సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చిన తెలుగుదేశం నాయకులు ప్రచారంలో తెలుగుదేశం యువకులు తెలుగు దేశం పార్టీ, బీజేపీ పార్టీ, జనసేన పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ మాబు భాష దాదా హయత్ ఉషాని చికెన్ భాష చాందు అబ్దుల్ ఎగువ తమలపల్లె టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, యువకులు, పెద్దఎత్తున పాల్గొన్నారు..

# ఆర్యవైశ్యుల ప్రతిష్టను పెంచిన జగన్




గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్యవైశ్యుల ప్రతిష్టను పెంచేందుకు కృషి చేశారని ఎమ్మెల్సీ డిసిగోవింద రెడ్డి పేర్కొన్నారు. పోరుమామిళ్ల పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులను రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారని అందులో భాగంగానే రాష్ట్రంలో కొలుగట్టు వీరభద్ర స్వామి, వెల్లంపల్లి శ్రీనివాసులు, అన్నా రాంబాబు లు ఎమ్మెల్యేలుగా రాణించారని గుర్తు చేశారు . మరొకమారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేలు శాసనసభ అభ్యర్తిగా దాసరి సుధ పింక్ కలర్ గల ఈవీఎంపై బ్యాలెట్ నమూనా లో సీరియల్ నెంబర్ (1) పై మరియు కడపపార్లమెంట్ సభ్యులుగా వైయస్ అవినాష్ రెడ్డి వైట్ కలర్ గల ఈవీఎం పై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్(1) లపై వీరి ఇరువురికి ప్రతి ఒక్కరు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ మన ప్రభుత్వంలో గడిచిన ఈ ఐదు సవంత్సరాల్లో అందించిన సంక్షేమ పథకాలు, మరియు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరిస్తూ, ఇవి ఇలాగే కొనసాగాలంటే ఒక్కసారి మనందరి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరలా ఒక్కసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి,పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి, బద్వేలుఆర్యవైశ్య ప్రెసిడెంట్ కెవి సుబ్బారావు, హరితమ్మ, కొప్పరపు నారాయణ, పెసల సుబ్బారావు, దర్శి కృష్ణమూర్తి, మాదాల సురేష్, కట్టుమూరి సిరీస్, గుడుగుంట్ల వెంకటసుబ్బయ్య, పలుకూరి రాముడు, పెసల గణేష్, పోరుమామిళ్ల మహిళా మండలాధ్యక్షురాలు కృష్ణవేణి,ఆర్యవైశ్య నాయకులు సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమిని ఓడించండి : సిపిఎం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ఎన్డీఏ కూటమి బిజెపి తెలుగుదేశం జనసేన ను ఓడించండి నిరంకుశ వైసీపీని ఓడించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి గురయ్య పిలుపునిచ్చారు. బుధవారం బ్రహ్మంగారి మఠం మండలంలో ఇండియా కూటమిలో భాగంగా సిపిఎం నాయకులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిలను, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాములను గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. అలాగే బ్యాలెట్ ప్రజలలోకి తీసుకెళ్లి వారికి ఎలా వెయ్యాలో వారికి చూపించడం జరిగింది. ఈ సందర్భంగా గండి గురయ్య మాట్లాడుతూ జిల్లా లోని వామపక్ష వాదులు ప్రజాస్వామిక వాదులను లౌకికవాదులను సామాజిక న్యాయం కోరుకునే జిల్లా సమగ్ర అభివృద్ధి కోరుకునే వారందరినీ ఈ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని ప్రతి ఒక్కరు ఈ సదస్సు హాజరై జయప్రదం చేయాలని వారు తెలిపారు అంతేకాకుండా నేడు దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను వేగంగా పాలకులు దిగజారుస్తున్నారన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేసే మన అభ్యర్థులను గెలిపించ బాధ్యత మనందరిపై ఉందని ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి ఎంపీ అభ్యర్థి షర్మిల, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ రాముల ను గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు గండి సునీల్ కుమార్, రెబ్బ నరసింహ, కార్యకర్తలు భాస్కర్, బిగ్ బాస్, రాజశేఖర్, చిన్నప్ప, రాజమ్మ, హరి పాల్గొన్నారు.

# టీడీపి అభ్యర్థి వరద ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలంలోని చెన్నమరాజుపల్లె నాగాయపల్లె నందు ఎన్నికల ప్రచారంలో గురువారం సాయం త్రం తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. స్థానిక నాయకులు చెన్నమరాజు పల్లె నుండి వెంకటసుబ్బయ్య శ్రీను గంగులు రాజా బాలపుల్లయ్య బల రాముడు నాగాయపల్లె నుండి శేషారెడ్డి బాలయ్య బాలకృష్ణ వసిష్ఠ మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిస్సార్ అహ్మద్‌కు నీరుగట్టువారిపల్లి వాసుల బ్రహ్మరథం



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైకాపా మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదుకు నీరుగట్టువారిపల్లి వాసుల బ్రహ్మరథం పట్టారు. గురువారం 35వ వార్డు పరిధిలో కౌన్సిలర్ ఎస్.వి.రమణ ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ముందుగా కౌన్సిలర్ ఎస్.వి.రమణ ప్రచారానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు, తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమణమ్మ రమేష్,కౌన్సిలర్లు వెంకట శివారెడ్డి,రామకృష్ణా రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవ రెడ్డి,యువనాయకులు హర్షవర్ధన్ రెడ్డి తదితరులకు గజమాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ నీరుగట్టు వారి పల్లెలో చాలా కుటుంబాలు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నా రన్నారు. చేనేత కార్మికుల కష్టాలు తనకు తెలుసునని,ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం కల్పిస్తే చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత నిస్తానని హామీ ఇచ్చారు. ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనరంజకమైన పాలన అందించి అన్నివర్గాల ప్రజలకు మేలు చేశారన్నారు. సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదేనని కొనియాడారు. ఆదర్శవంతమైన పాలన అందించి అతి తక్కువ కాలంలో ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నా రన్నారు. అటువంటి గొప్ప నాయకుడికి మరో అవకాశం ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. అనంతరం కౌన్సిలర్ ఎస్.వి.రమణ మాట్లాడుతూ వైఎస్సార్సీపి పాలనలో కుల,మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడని, తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చు కొని, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకుందామని,13వ తేదీన జరిగే ఎన్నికల్లో మదనపల్లి అభివృద్ధికి ఎంతో కృషిచేసిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటా మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వై.బయ్యారెడ్డి, పాపిరెడ్డి, మనోహర్, రామప్ప, రామచంద్ర వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంబాలకుంటలో కూటమికి భారీ మద్దతు



పెనగలూరు, మేజర్ న్యూం పెనగలూరు మండల పరిధిలోని సింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీ కంబాలగుంట గ్రామంలో చంద్రన్న పవన్ రాజ్యం రావాలని కూటమి ప్రచారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం శెట్టి హరిబాబు జనసేన యువనాయకుడు గొబ్బూరి హరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన పోయి కూటమి పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు పవన్ ప్రభుత్వం రావాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గ్రామాలలోనీ మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ జనసేన పార్టీ ఎల్లటూరి శ్రీనివాసరాజు కుటమి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జన సేన పార్టీ బిజెపి అభిమానులు కార్యకర్తలు కుటమి అభ్యర్థులకు అడుగడుగున నీరాజనాలు పలికి భారీ గజమాలతో సన్మానించి. బాణసంచా పేలుస్తూ మహిళా మణులు గొబ్బూరి శ్రీ దేవి గొబ్బూరి లక్ష్మీదేవి వార్లు చేతుల మీదుగా కూటమి అభ్యర్థులకు ఘన విజయం చేకూరాలని ఆశిస్తూ కర్పూర హారతులు పట్టారు. కూటమి అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అరవ శ్రీధర్ను కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాలని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎర్రం శెట్టి హరిబాబు మాట్లాడుతూ. వైసిపి పరిపాలనలోవైసీపీ పెత్తం దారులకు మాత్రం న్యాయం జరిగిందని. అబద్ధాలు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని. మండలంలో వైసీపీ హయాంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని పేదల నోరు కొట్టి కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని. ఎక్కడ చూసినా చుట్టుపక్కల భూములను దోచుకున్నారని అభివృద్ధి ఎక్కడ జరగలేదని ధ్వజమెత్తారు. అనం తరం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ. కూటమి పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తారని. వైసిపి మోసపూరిత మాటలు నమ్మొద్దని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు నాగోతం రమేష్ నాయుడు జనసేన పార్టీ ముఖ్య నాయకులు ఆలం రమేష్ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కళాచంద్ర నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యదర్శి కోళ్ల మురళి నియోజకవర్గం కార్య నిర్వాహణ కార్యదర్శి తాటిబోయిన ధనయ్య క్లస్టర్ ఇంచార్జ్ తెలుగు యువత మండల ప్రెసిడెంట్ పుచ్చకాయల రవికుమార్ మాజీ సర్పంచ్ మారం రెడ్డి లక్ష్మీనరసయ్య కోనేరు శివ కోనేరు హరి మనోజ్ కుమార్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అమర్నాల వెంకటేస్ ఎర్రజనం గారి శ్రీనివాసులు లింగం నరేష్ అజయ్ మనీ ముసలి గారి వెంకటేశు మిరియాలనాగార్జున ముసలి గారి నాగరాజు తదితర చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో భారీగా పాల్గొనడం జరిగినది.

# సార్వత్రిక ఎన్నికలపై అధికారులు, సిబ్బందికి శిక్షణ

## - ఎన్నికల రిటర్నింగ్ అధికారి సి.హరి ప్రసాద్




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లెలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు 164 మదనపల్లె అసెంబ్లీ మరియు రాజంపేట పార్ల మెంట్ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ట్రైనీ ఐపీయస్ అధికారులు సెక్టోరల్ అధికా రు లతో ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సి.హరి ప్రసాద్ తెలిపారు. గురువారం మదనపల్లె శాసనసభ నియోజకవర్గంలోని బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల విధులు,బాధ్యతలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రవిచంద్ర స్కూల్‌కు సీబీఎస్ఈ అనుమతులు మంజూరు

## హర్షం వ్యక్తం చేసిన రవిచంద్ర పాఠశాల యాజమాన్యం



గాలివీడు,(మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని స్థానిక రవిచంద్ర పాఠశాల కు సీబీఎస్ఈ తరగతుల నిర్వహణ కోసం 2024-25 సంవత్సరానికి సెంట్రల్ బోర్డ్ అనుమతులు మంజూరు చెయ్యడం హర్షదాయకమని పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మనుయల్,సైజు థామస్ పేర్కొన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 1 నుండి 12 వ తరగతి వరకు సీబీఎస్ఈలో ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బోధనలో పాఠశాల జ్ఞానం, నైపుణ్యాలు, విలువలు వైఖరులపై దృష్టి పెట్టడం జరుగుతోందన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహద పడేలా మౌళిక అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. పిల్లల ఎదుగుదల,అభివృద్ధిని సులభతరం చేయడానికి అర్హత, శిక్షణ పొందిన ఫ్యాకల్టీ ఏర్పాటు చెయ్యడంతో పాటు పాఠ్యాంశాలలో ఉన్నవాటిని నిజజీవితానికి అనుసంధా నించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.